తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

బుధవారం
6 ఆగస్టు 2025 | పేజీలు : 08



Follow :







# వివిధ పాఠశాలల్లో మరమ్మత్తులు వెంటనే చేపట్టాలి

- **పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి**
- **ఆస్పత్రికి అంతర్గత రోడ్డు నిర్మించండి**
- **వారం రోజుల్లో పనులు పూర్తి చేయాలి**
- **వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 5 (జనం సాక్షి):**
విద్యార్థినీ విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మత్తు పనులను చేపట్టి వాడుకలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు.మంగళవారం దౌల్తాబాద్, బాలంపేట్, గోక ఫసల్ బాద్ లలో గల ప్రభుత్వ పాఠశాలు, బాలంపేట్ లో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో మండల తాసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలల్లో మరమ్మత్తు పనులు నాణ్యవంతంగా ఉండాలని, టాయిలెట్లు, పాఠశాల గదులకు తలుపులు, కిటికీలు అమర్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బాల బాలికలకు అనుగుణంగా టాయిలెట్ల ఏర్పాట్లను చేసుకొని పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు.

స్కావెంజర్ల సిబ్బంది వివరాలతో పాటు నెలవారి జీతాల చెల్లింపులపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాల్లో పారిశుధ్యంతో పాటు పరిసరాలు ఆహ్లాదకరంగా ఉండేవిధంగా మొక్కలు నాటాలని కలెక్టర్ అధికారులు సూచించారు. బాలంపేటలోని కేజీబీవీ పాఠశాలలో చేపట్టే పనులతో పాటుగా పడకగదుల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అదేవిధంగా ప్రహరీ చుట్టుగా బ్లూ షీట్లను అమర్చాలని కలెక్టర్ సూచించారు. కోకా పసల్ బాద్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం కోసం అంచనాలను రూపొందించి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అనుసంధాన రోడ్డును ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.

అనంతరం దౌల్తాబాద్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన క్రమం లో రెవెన్యూ సదస్సుల్లో వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వారంలోపు సమస్యలను పరిష్కార దిశగా అధికారులు పనిచేయాలన్నారు.పర్యటనలో భాగంగా హాజరు పట్టికలను పరిశీలించి సకాలంలో పాఠశాలకు హాజరుకావాలని కలెక్టర్ సూచించారు.

కలెక్టర్ ఆకస్మిక తనిఖీల్లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఇఓ రేణుకాదేవి, ఎంఈఓ వెంకటస్వామి, పంచాయతీరాజ్ ఏఈ నాగేంద్ర లతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లాలో మూడు గ్రామాల్లో భూకంపం!

- ఆత్మూర్ ఎర్రగడ్డ తాండ సిద్దన్నమడుగు తాండలో ఘటన
- భయాందోళనకు గురై పొలాల్లో జాగారం చేసిన గ్రామస్తులు
- విచారణ చేపట్టిన అధికారులు
- బ్లాస్టింగ్ శబ్దం కాదని వెల్లడి



## మరణంతోను తోడుగా...

- **బావిలోకి దూకిన మహిళ.. రక్షించబోయి అన్న చెల్లెల మృతి**
- **భార్య భర్తల మధ్య వివాదమే కారణం**
- **పోస్టుమార్టం కోసం మర్పల్లి ఆస్పత్రికి శవాల తరలింపు**
- **కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మోమిన్ పెట్ పోలీసులు**





**వికారాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 5 (జనం సాక్షి)**
పొట్టకూటి కోసం ప్రాంతం గాని ప్రాంతానికి వచ్చి.. భార్యాభర్తల మధ్య సఖ్యత లేకపోవడంతో బావిలో దూకి మహిళ ఆత్మహత్యయత్నం చేసింది. ఆమెను రక్షించబోయి అన్నా చెల్లెలు మృతి చెందిన సంఘటన.వికారాబాద్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది . భార్య భర్తల మధ్య గొడవ అన్నాచెల్లెళ్లు ప్రాణాలు తీసింది. ఈ సంఘటన మంగళవారం నాడు జరిగింది. మహబూబ్ నగర్ జిల్లా పెద్ద కొత్తపల్లి కి చెందిన మాసయ్య(,45) అలివేలు(40 )దంపతులతో పాటు కొందరు వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండలం చీమలదరి గ్రామ శివారులోని ఓ ప్రైవేట్ వెంచర్ లో కూలీలుగా పనిచేస్తున్నారు. మంగళవారం అలివేలు భర్త మాసయ్యల మధ్య డబ్బుల విషయంలో గొడవ పడి అలివేలు బావిలోకి దుంకి ఆత్మహత్య పాల్పడింది. ఆమెను కాపాడడానికి ఆమెట భర్త మాసయ్య తో పాటు ఆయన చెల్లెలు నాగమ్మ సైతం బావిలో దూకారు. ముగ్గురు బావిలోకి దూకడాన్ని గమనించిన తోటి కూలీలు అక్కడే ఉన్న కొందరు ముగ్గురిని కాపాడే ప్రయత్నం చేశారు. ఆ కాపాడే ప్రయత్నంలో బావిలోకి దూకిన మహిళ భర్త మాసయ్య చెల్లెలు నాగమ్మలు నీట మునిగి మృతి చెందారు. ఆత్మహత్య చేసుకోవడానికి బావిలో దూకిన మహిళ పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉంది.మృత దేహాలను మర్పపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు గాయపడిన అలివేలు ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు మోమిన్ పేట పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. మహిళను రక్షించబోయి నీట మునిగి చనిపోయిన అన్న చెల్లెల మృతదేహాలను స్వగ్రామానికి తరలించడానికి పోలీసులు చర్యలు తీసుకున్నారు. దర్యాప్తులో మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి

- బిజెపితోనే తెలంగాణ అభివృద్ధి
- నందివనపర్తిలో ఇంటింటికి బిజెపి శ్రేణుల ప్రచారం



**యాచారం, ఆగస్టు 05 (జనంసాక్షి):** నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అనుగుణంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి బిజెపి కార్యకర్త ఇంటింటికి తీసుకెళ్లాలని బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మండల ఎన్నికల ఇన్చార్జి బోసు పల్లి ప్రతాప్, రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్పల్లి అంజయ్య అన్నారు. బిజెపి మహాసంపర్కాభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల బిజెపి అధ్యక్షులు విజయ్ నాయక్ ఆధ్వర్యంలో నందివనపర్తిలో ఇంటింటికి బిజెపి ప్రతి ఇంటికి బూత్ అధ్యక్షుడు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల కర పత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. అనంతరం బోసు పల్లి ప్రతాప్ అంజయ్య యాదవ్ ఇతర నాయకులు మాట్లాడారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి పేదవాడికి మేలు జరుగుతుందన్నారు. మోడీ ప్రభుత్వంతోనే గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమం మరింతగా విస్తరిస్తుందని అన్నా రు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో బిజెపి జెండా ఎగిరేలా నాయకులు కార్యకర్తలు బిజెపి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, జిల్లా కార్యవర్గ సభ్యు లు మండల ఎన్నికల కన్వీనర్ మేకల యాదగిరి రెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధా న కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్ , సీనియర్ నాయకులు నరెడ్ల వెంకట్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్, ఓ బిసి మోర్చా రాష్ట్ర కార్య వర్గ సభ్యులు గోగికర్ రమేష్, నల్లవెల్లి మాజీ సర్పంచ్ దేరంగుల రాజు, నంది వనపర్తి మాజీ సర్పంచ్ రాయికంటి విజయ్ కుమార్, బీజేపీ ప్రధాన కార్యదర్శి కొండూరు రామనాథం, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి కొండాపురం నాగ రాజు, కొండాపురం బాలరాజు, నాయిని పాండు రంగా రెడ్డి, పుప్పాల శాంతి కుమార్ , మారగోని శేఖర్, ధోని దేవం కొండ ఈశ్వర్,కుంచారం పంభాల శివాజీ,ఒంగూరి సాయికుమార్, ఒంగూరి శ్రీకాంత్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## కుషాయిగూడ కూరగాయల మార్కెట్ అభివృద్ధి

# పనులను ప్రారంభించిన కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్

**కాప్రా, ఆగస్ట్5 (జనంసాక్షి):** కుషాయిగూడ మా కూరగాయల మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తానని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం కుషాయిగూడ కూరగాయల మార్కెట్ పునర్నిర్మాణ పనులకు 55 లక్షల రూపాయలు మంజూరు ప్రొసీటింగ్ పత్రాన్ని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీదేవి మాట్లాడుతూ కుషాయిగూడ కూరగాయల మార్కెట్ వర్తకులు మార్కెట్ పై కప్పు ఏర్పాటు చేయాలని తన దృష్టికి తీసుకు వచ్చారని, దీంతో తాను కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో. అధికారులతో



మాట్లాడి మంగళవారం ప్రొసీడింగ్ పత్రాన్ని మార్కెట్ వర్తకులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సింగి రెడ్డి ధన్పాల్ రెడ్డి గారు,సీతారామం రెడ్డి గారు,అంజి రెడ్డి, రాజేందర్,డివిజన్ అధ్యక్షులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, కాశెట్టి ప్రసాద్,విఠల్ నాయక్,పెద్ది నాగరాజు,పెద్ది శ్రీనివాస్,పాకాల రాజు,నాగ శేషు,నాగరాజు,పూర్ణ యాదవ్,మల్ల రెడ్డి,పవన్,భూపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,బాబు రావు, మల్లా రెడ్డి,షాబుద్దీన్, మురళి, నాగరాజు, రాజు, తోటకూర శ్రీకాంత్, రిజ్వాన్, శ్రీకాంత్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, ప్రభు గౌడ్, బాల్ రెడ్డి, ,రఘు గౌడ్, సతీష్ గౌడ్,వసీం, రజాక్,అరుణ, రామ, శాంతి,అబుదల్ ఖాదర్, రహీం, బాషాభాయ్, పటేల్, కుషాయిగూడ మార్కెట్ అధ్యక్షులులి వాకిటి శ్రీనివాస్ రెడ్డి,రమేష్ గౌడ్ ,ఎం.రాజీరెడ్డి ,బి.రాములు నాయక్,పుట్ట రవీందర్,సూర్యకుమార్,ఏర్వ సుధాకర్,రఘు,బెల్లం కృష్ణ ,బండారి ఆంజనేయులు, ఎం కర్నాకర్ పాల్గొన్నారు.

## చేవెళ్ల ఆదర్శ పాఠశాలలో ఎర్త్ క్లబ్ ఏర్పాటు



**చేవెళ్ల, ఆగస్టు 05 (జనంసాక్షి):** పాఠశాల విద్యాశాఖ మరియు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణ సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్నా యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రాంలో భాగంగా మంగళవారం చేవెళ్ళ మున్సి పాలిటీ కేంద్రంలో ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ చిన్నప రెడ్డి అధ్యక్షతన, రిటైర్డ్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మోహిద్దీన్ ఆధ్వర్యంలో 20 రకాల ఔషధ మొక్కలతో ఔషధ తోట ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లక్ష్మణ్, ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రవికుమార్ హాజరై పాఠశాల ఆవరణం లో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లక్ష్మణ్ మాట్లాడుతూ...కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవ ల్యూషన్ పర్యావరణ సంస్థ గత 15 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న, చేపడుతున్న కార్యక్రమాలను ఉద్దేశించి అభినందించారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన ఎర్త్ క్లబ్ ప్రశంసనీయమ ని, అందులో భాగంగా పాఠశాలలోని లక్ష్మీ తేజ, ఆలియా, బిందు, న్యా న్సీ, సమాఫలక్, మనస్విక ఇలా ఎనిమిది మంది విద్యార్థులను ఎర్త్ లీడ ర్స్‌గా ఎంచుకొని వారిని పర్యావరణ పరిరక్షణ కోసం చిన్న వయసు ను ండి అవగాహన కార్యక్రమం చేస్తూ వారిని పుడమి నాయకులుగా ముం దుకు నడిపించే కార్యక్రమం చేస్తుందని అన్నారు. అనంతరం చేవె ళ్ల మోడల్ స్కూల్ విద్యార్థులని డీర్ పార్క్ సందర్శనకు ఆహ్వానించడం జరిగింది. కార్యక్రమంలో డా.మహేశ్వర్ రావు, ఉపాధ్యాయులు, పీడీ ఆంజనేయులు, యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రాం రంగారెడ్డి జిల్లా కోఆర్డి నేటర్ రజనీకాంత్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులకు పాల్గొన్నారు.

## పెద్ద చెరువు కాల్వ మరమ్మత్తుకు

# అధికారులు చర్యలు తీసుకోవాలి



**కొడంగల్, ఆగస్టు05 (జనంసాక్షి):** కొడంగల్ పెద్ద చెరువు లోకి నీరు వెళ్లే కట్టు కాల్వ మరమ్మ త్తుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కొడంగల్ మున్సిపల్ రెండో వార్డు తాజా, మాజీ కౌన్సిలర్ మధు సూదన్ యాదవ్ అన్నారు. కొడంగల్ శివారులో ఉన్న కట్టు కాల్వ పై నుంచి బై పాస్ రోడ్డు వేయడంతో ఉడిమేశ్వరం, ఎరన్ పల్లి గ్రామాల శివారు నుంచి వచ్చే వరద నీరు చెరువు లోకి వెళ్లడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం రైతులు బండి గోపాల్, పాశం వెంకటయ్య, బాలయ్య, శివ, పాశం వెంకటప్ప, రాములు తదితరులతో కలిసి కాల్వను పరిశీలించారు. రోడ్డు నిర్మాణంతో ప్రధాన కాల్వ పూడుకు పోతే దాదాపు 600 ఆయకట్టు ఎకరాల రైతులకు నష్టం జరుగుతుందని, అదే విధంగా చెరువులో నీరు లేక పొతే ముదిరాజ్ లు చేపలు వదిలేందుకు కూడా ఇబ్బందులు ఏర్పడతాయన్నారు. కాల్వ పక్క నుంచి రోడ్డు వేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

## అన్నం తెచ్చి ఇచ్చే చేతులకే కడుపు మంటలా

- ఉప్పల్ పీఎస్ ముందు ఫుడ్ సర్వీస్ డెలివరీ రైడర్స్ నిరసన




**ఉప్పల్ ఆగస్టు 05 (జనంసాక్షి):** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని జొమాటో ఆన్ లైన్ ఫుడ్ సర్వీస్ డెలివరీ రైడర్స్ ఉప్పల్ పీఎస్ ముందు మంగళవారం నిరసన చేశారు. గత రెండు నెలలుగా తమకు రావాల్సిన ఇన్సెంటివ్స్ తగ్గించారనీ, సాలరీలు ఇవ్వకుండా, ఇన్సూరెన్స్‌లు ఇవ్వకుండా జొమాటో యాజమాన్యం ఇబ్బందులకు గురిచేస్తున్నారని జొమాటో రైడర్స్ ఆందోళన చేశారు. ఇదేమని అడిగినందుకు తమపైనే యాజమాన్యం కేసులు పెడుతున్నారని డెలివరీ బాయ్స్ ఆవేదన వ్యక్తం చేశారు.

## బైండ్ల బాల్ రాజ్ కుటుంబానికి

## 10వేల ఆర్థిక సహాయం



**యాచారం, ఆగస్టు 05(జనంసాక్షి):** యాచారం మండలం నందివనపర్తి గ్రామానికి చెందిన బైండ్ల బాల్ రాజ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు.విషయం తెలుసుకొని బీజేపీ నాయకుడు ఒంగూరి సాయి కుమార్ బాధిత కుటుంబానికి 10వేల రూపాయలు అందజేసి తన మానవత భావాన్ని చాటుకున్నారు.గ్రామంలో ఎవరికీ ఎలాంటి ఆపద వచ్చిన నావంతు సహాయంగా బాధిత కుటుంబానికి అండగా నిలుస్తానని తెలిపాడు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాయకంటి విజయ్ కుమార్, బీజేపీ నాయకులు గోగికర మేశ్,నాగరాజు,శ్రీను,మధుకర్,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు రావలసిన కరువు భత్యం,పిఆర్సి నివేదిక అమలు చేయాలి

- తపస్ ఉపాధ్యాయ సంఘం డిమాండ్
- జోరుగా సభ్యత్వ అభియాన్ కార్యక్రమం




**బొంరాస్ పేట,ఆగస్టు 5 (జనంసాక్షి):** మండల పరిధిలోని వివిధ పాఠశాలలను తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సందర్శించారు.ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు బకారం మల్లయ్య మాట్లాడుతూ పాఠశాలల్లో ఉన్న సమస్యలు ఉపాధ్యాయుల ఎఫ్ఆర్ఎస్ నమోదు, ఉపాధ్యాయుల సర్దుబాటు వంటి సమస్యలను,ఉపాధ్యాయులకు రావా ల్సిన కరువు భత్యం,పిఆర్సి నివేదిక అమలు,మెడికల్ బిల్స్, ప్రమోషన్లు వంటి వాటిని వెంటనే ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారంలో తపస్ సంఘం ముందుండి పోరాడుతుందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముద్దాయి పేట వెంకటేష్,ప్రధాన కార్యదర్శి బాకారం చంద్రశేఖర్, మండల గౌరవ అధ్యక్షురాలు శ్రీప్రియ,ఉపాధ్యాయులు మహేశ్,ప్రశాంత్ కుమార్,లావణ్య,శ్రీలత,భాను,సుధా,ఆదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పర్వతాల శివయ్యకు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే

- **5 లక్షల ఎల్‌ఓసి ఆర్థిక సహాయం**
- **ఎమ్మెల్యే శంకరయ్య ఔధార్యం చాటుకున్నారు**




**చౌదరిగూడ ఆగస్టు 5 (జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా చౌదరి గూడ గ్రామంలో పేద కుటుంబానికి చెందిన పార్వతల శివయ్య అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు ట్రీట్ మెంట్‌కు సరిపడా డబ్బు లేకపోవడంతో కాంగ్రెస్ నాయకులను ఆశ్రయించారు వారు ఎమ్మెల్యే దృష్టికి తిస్కాపో వడంతో 2.5 లక్షల ఎల్‌ఓసి అందించారు. ఆతర్వాత మరో 2.5 ఎల్‌ఓసి అందించారు మొత్తం 5 లక్షల రూపాయలు ఎల్‌ఓసి ద్వారా ఆర్థికసహాయం అందించారు అని పేర్కొన్నారు.కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

## ఆదివాసి పోరాట యోధుడు శిబు సొరెన్ మృతికి సంతాపం

**హయత్ నగర్, ఆగస్టు 05 (జనంసాక్షి):** వనస్థలిపురంలో జరిగిన తెలంగాణ అధ్యయన వేదిక సమావేశంలో జార?ండ్ ముక్తి మోర్చా వ్యవస్థా పక నాయకులు, ఆదివాసీ పోరాట యోధుడు, జార?ండ్ రాష్ట్ర ఉద్యమ సూర్యుడు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మాజీ మంత్రి శిబు సొరెన్ మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా తెలం గాణ అధ్యయన వేదిక సమన్వయ కర్త కట్టా భగవంత రెడ్డి మాట్లాడుతూ రక్షణకు పోరుచేసిన శూరుడని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమానికి అండ దండలుగా ఉన్న పెద్దదిక్కని, 1997లో తెలంగాణ ఉద్యమ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు మహా సభకు ముఖ్య అతిథిగా హాజరై, తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి తన సంఫీ భావాన్ని తెలిపారని వారు అన్నారు. ఉద్యమ కాలంలో అనేక విధాలుగా అండదండలు అందించారని వారు తెలిపారు. వారి సేవలను కొనియా డుతూ, వారి మరణం అణగారిన ప్రజానీకానికి తీరని లోటని, ఆదివా సీల సాధికారతకు ఆయన చేసిన కృషి మరువలేనిదని, వారి మరణం పట్ల వారు సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అధ్యయన వేదిక కార్యవర్గ సభ్యులు అనసూయ, మల్లయ్య, జగన్, బిజెఎమ్ రెడ్డి, బాలచందర్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపితోనే దేశ అభివృద్ధి సాధ్యం

- **బిజెపి దోమ మండల అధ్యక్షులు బొంగు మల్లేశం**



**దోమ ఆగస్ట్ 05 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని దాదాపూర్ గ్రామంలో మంగళవారం నాడు జెపి మండల అధ్యక్షుడు బొంగు మల్లేశం ఆధ్వరంలో ఇంటింటికి వెళ్లి భారత ప్రధాని నరేంద్ర మోడీ పాల నలో సాధించిన ప్రగతిని చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన అలాగే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభు త్వం వైఫల్యాలు నెరవేర్చని ఆమీలపై ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బొంగు మల్లేశం, మండల ఉపాధ్యక్షులు సత్యం, మండల ప్రధాన కార్యదర్శి అశోక్, బూత్ అధ్యక్షులు శ్రీనివాస్, సీనియర్ కార్యకర్తలు శ్రీను గౌడ్, మాధవులు, పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ



**శామీర్ పేట (జనంసాక్షి):** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రం శామీర్ పేటలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మకిఓడి బియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం వద్ద శామీర్ పేటకు చెందిన కీ.శే.వాసగౌని అశోక్ గౌడ్ జ్ఞాపకార్థం ఆయన భా ర్య వాసగౌని అమృత గౌడ్, వాసగౌని విజయ్ గౌడ్- మయూరి దంపతు లు, వాసగౌని ఇషాంత్ గౌడ్, వాసగౌని దుర్గాప్రసాద్ గౌడ్, వాసగౌని సంగీత గౌడ్, (మాజీఉపసర్పంచ్), కుటుంబ సభ్యులు అన్నదానం చేపట్టారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

# తెలంగాణ బీసీల సత్తా ఢిల్లీలో చాటుదాం

- **తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్**
- **42 శాతం బీసీల రిజర్వేషన్ సాధించుకుందాం**



**మొయినాబాద్ ఆగస్టు 5 (జనంసాక్షి):** ఢిల్లీలో తెలంగాణ బీసీల సత్తాచాటుదామని తెలంగాణలో 42 శాతం బీసీల రిజర్వేషన్ అమలు చేసుకుందామని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్చార్జ్ భీమ్ భరత్ పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ వరిధిలోని హిమాయత్నగర్ పరిధిలో గల పద్మావతి కాలనీలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. చేవెళ్ల నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన ఏడు మంది లబ్ధిదారులకు 3,48,500 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధప డుతూ వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. పేదవారికి వరంలాంటిదని తెలిపారు. మధ్యతరగతి ప్రజలకు ఏటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని పేర్కొన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయ నిధి ద్వారా చెక్కులు అందిస్తున్నట్లు సూచించారు. బీసీల రిజర్వేషన్ అమలు చేసుకునేందుకు ఢిల్లీలో తెలంగాణ బీసీల సత్తా చాటుకునేందుకు తెలంగాణ కాంగ్రెస్ నాయకులు బయలుదేరాన్నారు. 42 శాతం బీసీల రిజర్వేషన్ అమలు చేసుకునే దిశగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రభుత్వం కృషి చేస్తున్నప్పటికి ఆయా పార్టీల నాయకులు విమర్శించడం, అడ్డుతగలడం మొదలు పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానయ్య, చేవెళ్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్, కేబుల్ రాజు, బైకని కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## నిరక్షరాస్యులను అక్షరాసులుగా చేయడమే ఉల్లాస్ ముఖ్య ఉద్దేశం

- **దోమ మండల విద్యాధికారి వెంకట్**



**దోమ ఆగస్ట్ 05 (జనంసాక్షి):** ఈరోజు దోమ మండల ఎంపీడీవో కార్యాలయంలో వీఓఏలకు ఉల్లాస్ అనే ఒకరోజు వర్క్ షాప్ శిక్షణ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి వెంకట్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఉల్లాస్ అనేది కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒక పథకం ఇది ముఖ్యంగా వయోజన విద్యను ప్రోత్సహించడానికి, నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడానికి ఉద్దేశించబడింది.ఈ కార్యక్రమం కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాలలో ఒకటి ఇది 2026 నుండి 2027 వరకు అమలులో ఉంటుంది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పాఠశాల విద్యా అవకాశం కోల్పో యిన 15 సంవత్సరాలు ఆ పైబడిన నిరక్ష రాస్యు లను జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా ప్రాథమిక అక్షరాస్యత మరియు ప్రాథమిక విద్యతో పాటు డిజిటల్ అక్షరాస్యత కీలకమైన జీవన నైపు ణ్యాలు ఆర్థిక అక్షరాస్యత వృత్తి నైపుణ్యాలు నిరం తర విద్యను అందించడమే ఉల్లాస్ లక్ష్యం. ఈ కార్యక్రమంలో ప్రాథమిక అక్షరాస్యత కీలకమైన జీవన నైపుణ్యాలు ప్రాథమిక విద్య వృత్తి నైపుణ్యాలు నిరంతర విద్య తోపాటు అవగాహనతో చదవడం రాయడం అంకెలు గుర్తించడం మరియు కనీస సామర్థ్యాలతో కూడిన లెక్కలు చేయడం నేర్పించడం జరుగుతుంది.ఉల్లాస్ పథకం ఆఫ్లైన్ , ఆన్లైన్ విధానాలలో అక్షరాస్యత కార్యక్రమం అమలు చేయబడును. అభ్యాసకులకు స్వచ్ఛంద బోధకులను ఉల్లాస యాప్ నందు నమోదు చేయాలి. అభ్యాసకులు స్వచ్ఛంద బోధకులు మరియు ఆన్లైన్ ద్వారా ఎవరికి వారు నమోదు చేసుకుని సదుపాయం కలదు. ఉల్లాస్ పోర్టల్ మరియు మొబైల్ యాప్ లో నిరక్షరాస్యులకు ప్రాథమిక అక్షరాస్యత ప్రాథమిక విద్య సంఖ్యా పరిజ్ఞానం కీలకమైన జీవన నైపుణ్యాలను నేర్చుకొనుటకు కావలసిన బోధన సామాగ్రి అందుబాటులో ఉంటాయి. ఈ కార్యక్రమంలో భాగంగా వివోఏలు స్వచ్ఛంద కార్యకర్తలు ఆశ వర్కర్లు అంగన్వాడి వర్కర్లు ఇంటింటికి తిరిగి మరియు బోధించడానికి ఆసక్తి ఉన్న స్వచ్ఛంద ఉపాధ్యాయులను గుర్తిస్తారు.పేరు నమోదు చేసుకుంటారు.వీరు మహిళా సమైక్య సంఘాలు ఎంత అందులో నిరక్షరాష్యులు ఎంత అనే విషయాలను గుర్తించి ఉల్లాస యాప్‌లో నమోదు చేస్తారు. దీనిని రెండు రోజుల్లో పూర్తి చేయాల్సి ఉంటుంది. 15 నుంచి 20 మంది సభ్యులకు ఒక వాలంటీర్ను నియమించి శిక్షణ ఇస్తారు. యాలు ప్రభుత్వ పాఠశాలలు కమ్యూనిటీ భవనాలు ఉన్నత విద్యాసంస్థలు గైడ్స్ అంగన్వాడీ కేంద్రాలుగా ఉంటాయి. వీరికి శిక్షణలో భాగంగా అక్షర వికాసం మార్గదర్శిని వర్క్ షీట్స్ మూల్యాంకన పరీక్ష పత్రాలు ఇవ్వడం జరుగుతుంది. ఇవి అభ్యా సకులకు మాతృభాషలో నేర్చుకోవడానికి వీలుగా ఉంటుంది. ఈ ఉల్లాస్ శిక్షణకు సంబంధించి డిట్ిహెచ్ టీవీ ఛానల్ నెంబర్ 14లో క్రమం తప్పకు ండా ప్రాంతీయ భాషలో వయోజన అభ్యాసకుల కోసం పాఠాలను ప్రసారం చేస్తుంది. ఈ కార్యక్ర మం ప్రతిరోజు రెండు గంటల పాటు మొ త్తం 200 గంటలు బోధనను నిర్దేశించిన షేడ్యూల్ ప్రకారం నిర్వహిస్తారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవోమా, ఆర్‌పిసిసిఓ సిఆర్‌పిలు, పాల్గొనడం జరిగింది.



**కాప్రా (జనంసాక్షి):** కుషాయిగూడ పారిశ్రామిక వాడలో సర్వోమాక్స్ ఇండియా ప్రవేట్ లిమిటెడ్ కంపెనీలో గరికపాటి శ్రీనివాసరావు (బాలాజి శ్రీను) ఆధ్వర్యంలో జరిగిన కలియుగ ప్రత్యక్ష దైవం అలివేలు మంగ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి కళ్యాణానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు చేసిన తెలంగాణ తెలుగు దేశం పార్టీ మల్కాజ్గిరి మేడ్చల్ జిల్లా కన్వీనర్ కంది కంటి అశోక్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో స్థానిక పారిశ్రామిక వేత్తలు వాసిరెడ్డి శివప్రసాద్, నాగభూషణం (బోస్), మచ్చ అశోక్ గౌడ్, ఉప్పలపాటి మధు, శ్రీను, హిందూస్తాన్ శ్రీనివాస్, వట్టికొండ మోహనరావు, బాబాయ్, విష్ణు, గరికపాటి వెంకటేష్, స్థానిక తెలుగు దేశం పార్టీ నేతలు కౌన్సిలర్ గడ్డ మిది రాములు యాదవ్, నీరు కొండ సతీష్ బాబు, కొండా జంగారెడ్డి, ఉమాశంకర్ గౌడ్, కొండా సుజాత జంగారెడ్డి, టిక్కా ప్రకాష్ టీయన్ యస్ యఫ్ శివానంద్, గోబేరు రమేష్, నాగరాజు, చంటి, కోటేశ్వరరావు , కిషోర్,శ్రీనివాస్, శివాజి, నాగమల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు "ఉల్లాస్ ప్రోగ్రామ్" కార్యక్రమం



**కొడంగల్ ఆగస్టు05 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో డ్వాక్రా గ్రూపుల్లో చదువుకోని మహిళలను గుర్తించి నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు విద్యాశాఖ కసరత్తులు చేస్తుందని ఎంఈఓ రామ్ రెడ్డి అన్నారు.కోడంగల్ మండలం ఐకెపి ఆఫీస్ నందు ఉల్లాస్ ప్రోగ్రామ్ అనగా నిరక్షరాస్యుల మహిళలలను అక్షరాస్యులుగా చేయటకు 10 మందికి ఒకరు వాలంటీర్ గా ఆ సంఘం సభ్యురాలులో ఒకరు 10వ తరగతి వరకు చదివిన మహిళ వారికి కనీసం చదవటం,సంతకం నేర్పించాలి అట్టి డేటాను వారికి మ్యాచింగ్ బ్యాచింగ్ ఆన్లైన్ డేటా యాప్ డౌన్లోడ్ చేయటం డేటా ఎంట్రీ ఏ విధంగా చేయాలి అనే దానిపై వివో ఏలకు, మరియు మెప్మ ,ఆర్పి లకు ఆఫీస్ నందు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమనికి జిల్లా ఆఫీసర్, ఎంఈఓ రాంరెడ్డి, ఏపిఎం,పి.గోపాల్, సీసీలు వెంకయ్య , ఆర్. రాములు, జి. రాములు, అకౌంటెంట్ పుష్ప, వివోఏలు పాల్గొనారు.

# కేసీఆర్ చేసిన కృషి పై ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు

## పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమం

**నిజాంపేట్ ఆగస్టు 5(జనంసాక్షి):** తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి, అలాగే తెలంగాణ ప్రాంత రైతు సమస్యలను తీర్చేం దుకు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా అధినేత కేసీఆర్ తెలంగాణ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు చేసిన సేవలు తెలంగాణ ప్రజలు ఏ ఒక్కరూ మరువ లేరని ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు తెలిపారు. మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ఆధ్వర్యంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వీక్షణ కార్యక్రమం నిర్వహించారు.నగరంలోని బిఆర్ఎస్ భవన్ వేదికగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా తెలంగాణ ప్రాంతాన్ని సస్య శ్యామలం చేసేందుకు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ చేసిన కృషిని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలంగాణ ప్రజానీకానికి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు వివరించగా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండిమైసమ్మలోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ , ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, మర్రి రాజశేఖర్ రెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి మాజీ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీధర్ హాజరై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వీక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ.గత పాలకుల హయాంలో అడుగడుగునా నిర్లక్ష్యానికి గురై పాలకుల అసమర్ధ పాలనతో, తెలంగాణపై ఉన్న వివక్షతతో ఎటువంటి అభివృద్ధికి నోచుకోక బీడుబారిన తెలంగాణ ప్రాంతాన్ని మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ద్వారా సస్యశ్యామలం చేసిన అపర భగీర థుడు, తెలంగాణ దార్శనికులు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల కాలంలో తన బృహత్తర ప్రణాళికలతో కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టుతో రైతన్న కళ్ళల్లో ఆనందం నింపి, నాడు దండగగా ఉన్న వ్యవసాయ రంగాన్ని పండుగగా మార్చిన గొప్ప నేత కెసిఆర్ అని తెలిపారు అలాగే కాళే



శ్వరం వంటి భారీ ప్రాజెక్టుతో తెలంగాణను సస్యశ్యామలం చేసి దేశంలోనే అత్యధిక దిగుబడి నిచ్చే రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దిన కెసిఆర్ పై అవినీతి మరక అంటించేందుకు ఈ స్కాంగ్రెస్ ప్రభుత్వం కుటిలయత్నాలు చేస్తుందని, దీనిని ప్రజలంతా గమనిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల సభ్యులు, నాయకులు, అభిమానులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం, ఒకరి మృతి



**మొయినాబాద్ ఆగస్టు 05 (జనంసాక్షి):** హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి పై మృగవని రిసార్ట్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ ని ఢీకొన్న బెలినో కారు హైదరాబాద్ నుండి చేవెళ్ల వెళ్తున్న బలినో కారుని వెనకనుండి వస్తున్న మరో కారు వేగంగా ఢీ కొట్టడంతో బెలినో కారు డివైడర్ పై నుండి ఎదురుగా వస్తున్న లారీని ఢీ కొట్టడంతో ఈ ప్రమాదంలో నుజ్జు నుజ్జు అయిన బెలినో కారు, అందులోని ఉన్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. కారు పూర్తిగా లారీ క్రిందకు దూసుకుపోవడంతో క్రేన్ సహాయంతో బయటకు తీశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పేద ప్రజలకు సన్నబియ్యం అందించిన పేదల పెన్నిధి సీఎం రేవంత్ రెడ్డి



**బొంరాస్ పేట,ఆగస్టు 5 (జనంసాక్షి):** రాష్ట్రంలోని పేద ప్రజలకు సన్నబియ్యం అందించిన పేదల పెన్నిధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని సూర్యనాయక్ తండా కాంగ్రెస్ పార్టీ నాయకులు మోతిలాల్, రుప్లా నాయక్ అన్నారు.మంగళవారం పలువురు లబ్ధిదారులకు మంజూరైన నూతన రేషన్ కార్డులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నర్సింలు,రేషన్ డీలర్ విశ్వనాథం, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని, టియుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

- రామినేని వెంకటేశ్వర్లు, లచ్చుమల్ల వెంకన్న





**హయత్ నగర్, ఆగస్టు 05 (జనంసాక్షి):** తెలంగాణ సిద్ధాంత కర్త, తెలంగాణ జాతిపిత, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం యావజ్జీవితం అంకితం చేసిన త్యాగశీలి, తెలంగాణ భావజాల వ్యాప్తికై నిరంతరం శ్రమించిన నిత్యకృషీవలుడు, సంబంధ వర్గాలను ఏకీకృతం చేసి 60 సంవత్సరాల స్వప్నాన్ని సాకారం చేసిన మహనీయుడు కొత్తపల్లి జయ శంకర్ జయంతిని ఆగస్టు 6ను ఘనంగా నిర్వహించాలని టియుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రామినేని వెంకటేశ్వర్లు, కార్యదర్శి లచ్చుమల్ల వెంకన్నలు పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమంలో సకల జనుల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం కోసం ప్రజలు, విద్యార్థులు ఉవ్వెత్తున పోరాడుతూ మా బలిదానాలతో నైనా తెలంగాణ రాష్ట్రం సిద్ధిస్తుందేమోననే ఆశతో యువత బలిదానాలకు సిద్ధమవుతుంటే,నం కలిగి, మంచి చెడులు బోధించే మనం తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడదామంటే వద్దని వారించి, సమైక్య వాదమే మా అజెండా అని స్వరాష్ట్రం వద్దని వ్యతిరేకించిన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ను నిట్టనిలువున చీల్చి 07 ఆగస్టు 2011 న సిల్వర్ జూబ్లీ కాలేజీ, హబ్సిగూడ, హైదరాబాద్ వేదికగా స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టియుటిఎఫ్) ను ఏర్పాటు చేశామని వారు అన్నారు. నాడు స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా, నేడు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే అజెండాగా ముందుకు పోతూ నేటికి 14 వసంతాలు పూర్తి చేసుకుని 15 వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా అన్ని జిల్లా, మండల కేంద్రాలలో మన సంఘం జెండా ఎగురవేసి, ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించాలని వారు సంయుక్తం గా సంఘ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## వినాయక చవితి ఉత్సవాల ఏర్పాట్ల పై జిహెచ్ఎంసి ఉప కమిషనర్ కు భాజపా వినతి పత్రం



**రాజేంద్రనగర్, ఆగస్టు5(జనంసాక్షి):** ఆగస్టు 26 వినాయక చవితి నుండి సెప్టెంబర్ 9 వరకు అనంత చతుర్దశి తో వినాయక ఉత్సవాల్లో రాజేంద్రనగర్, మైలార్ దేవ్ పల్లి సర్కిల్ పరిధిలోని పత్తికుంట, పల్లె చెరువుల వద్ద నిమజ్జనం ఏర్పాట్ల లో ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసు కోవాలని కోరుతూ గణేష్ ఉత్సవ సమితి రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ వై .శ్రీధర్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ఉప కమిషనర్ సురేం దర్ రెడ్డి కి బిజెపి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం వినాయక ఉత్సవాల అనంతరం నిమజ్జన ఏర్పాట్లలో ఎలాంటి లోటు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని వారు ఉప కమిషనర్ కు కోరారు.ఈ కార్యక్రమంలో అత్తాపూర్ డివి జన్ కార్పొరేటర్ సంగీత కోమరన్న జాయింట్ కన్వీనర్ బొక్క బాల రెడ్డి రాజుపాల్ రెడ్డి కె,సుధాకర్ రాజశేఖర్ రెడ్డి జి.బాబు రావు డివిజ న్ కో కన్వీనర్ ఇ.వేణు గోపాల్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సరఫరా చేస్తున్న అంతర్ రాష్ట్ర నిందితులు అరెస్ట్



**హైదరాబాద్ ఆగస్టు 5 (జనంసాక్షి) :** గంజాయి సరఫరా చేస్తున్న అంతర్ రాష్ట్ర నిందితులను తెలంగాణకు చెందిన ఈగల్ టీమ్ అరెస్ట చేసింది. ఒడిశా నుంచి ఉత్తరప్రదేశ్‌కు గంజాయిని తరలిస్తున్న ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు ఈగల్ టీమ్ తెలిపింది. వీరిద్దరి నుంచి 847 కేజీల గంజాయితో పాటు రెండు సెల్‌ఫోన్లు, బొలెరో వెహికల్, ఒక తల్వార్‌ను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. పట్టుబడ్డ గంజాయి విలువ రూ. 4.2 కోట్లు ఉంటుందని తెలిపారు. పట్టుబడ్డ ఇద్దరు నిందితులు కూడా ఒడిశాకు చెందిన వారు కాగా, గంజాయి తరలిస్తున్న బొలెరో వాహనం మాత్రం యూపీలో రిజిస్ట్రేషన్ అయి ఉంది. ఒడిశా నుంచి యూపీకి గంజాయి తరలిస్తున్నారని పక్కా సమాచారం అందడంతో ఈగల్ టీమ్ అప్రమత్తమైంది. ఇక శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి వద్ద గంజాయి స్మగ్లర్లను పట్టుకున్నారు. 26 బ్యాగుల్లో 411 గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## ఒగ్గుడోలు కళాకారుల సేవలకు గుర్తింపుగా అన్నదమ్ములకు దక్కిన పద్మజ్యోతి అవార్డు,అఖండ భారత కళారత్న అవార్డు

- రవీంద్ర భారతి వేదికగా అవార్డులు ప్రధానం









**బొంరాస్ పేట,ఆగస్టు 5 (జనంసాక్షి):** జాతీయ, అంతర్జాతీయ వేది కల మీద ఎన్నో ప్రదర్శ నలు చేసినందుకు గాను,ఎంతోమంది యువ తకు ఒగ్గుడోలు శిక్షణ ఇచ్చినందుకు గాను తెలంగాణ రాష్ట్ర ఉత్తమ యువ కళాకారులుగా వికారాబాద్ జిల్లా బొంరాస్ పేట మండలం నాందార్ పూర్ గ్రామానికి చెందిన ఒగ్గు కళాకారులు అన్నదమ్ములకు సాంస్కృతి కళానికేతన్ సంస్థ, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రవీంద్ర భారతి వేదికగా ఒగ్గు బీరప్పకు" అఖండ భారత్ కళా రత్న-2025 అవార్డు దక్కగా, ఆయన సోదరుడు ఒగ్గు శివకు " పద్మజ్యోతి-2025 అవార్డు అందుకున్నారు. 2024లో పద్మ జ్యోతి అవార్డు ఒగ్గు బీరప్పను వరించింది. ఈ అవార్డులు రావడానికి ప్రోత్సహించిన తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సంచా లకులు మామిడి హరికృష్ణకు కళాకారులు ధన్యవాదాలు తెలిపారు. ఇద్దరు అన్నదమ్ములకు అవార్డులు వరించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎన్కతల ఘనంగా ముర్రుపాల వారోత్సవాలు

- పుట్టిన బిడ్డకు ముర్రుపాలు ఎంతో అవసరం
- అంగన్వాడి టీచర్ ఎల్ ప్రమీల



**మోమిన్ పేట ఆగస్టు5 (జనంసాక్షి):** పుట్టిన బిడ్డకు ముర్రుపాలు ఎంతో అవసరమని అంగన్వాడి టీచర్ ఎల్ ప్రమీల అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా మోమిన్ పెట్ మండల పరిధిలోని ఎన్కతల గ్రామంలో ఘనంగా ముర్రుపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ ఎల్ ప్రమీల మాట్లాడుతూ, అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు ఎంతో ఉపయోగ పడతాయని, శిశువు ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు. పుట్టిన శిశువుకు ముర్రుపాలు అందిస్తే భవిష్యత్తులో రోగ నిరోధక శక్తిని కలిగి ఉంటారని అన్నారు. పుట్టిన వెంటనే శిశువుకు ముర్రుపాలెం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయాలు ఎస్ పార్వ తమ్మ, ఎం లక్ష్మి, ఆశాలు, గర్భిణి బాలింతలు పాల్గొన్నారు.

# "సైబర్" మోసాలతో జీవితం తలకిందులు

**హైదరాబాద్ ఆగస్టు 5 (జనంసాక్షి):** ఒకవైపు సైబర్ నేరగాళ్ల ఆర్థిక విధ్వంసం, మరోవైపు బెట్టింగ్ యాప్స్ విధ్వంసం రెండిటినడుమ మనిషి అతలా కుతలం అవుతున్నాడు. ఏది నిజమో, ఏది అబద్ధమో తెలియని అయోమయ పరిస్థితులలో కొట్టుమిట్టాడుతున్నాడు. మరికోణంలో పాపు లారిటీ మోజులో ప్రాణాలు గాల్లో తేలిపోతున్నాయి. ప్రజల అమా యకత్వం, అవగాహనా లోపంతో సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపో తున్నారు, మొబైల్ ద్వారా లింక్స్ పంపి మోసం చేస్తున్న తరహాలు ఎన్నో విభిన్న రూపాలలో సైబర్ నేరాలు చేస్తున్న మోసగాళ్లు ఎక్కువైపోయారు. ఎక్కడో కూర్చొని ప్రజల జేబులకు చిల్లులు పెడుతున్నారు, మోసపోతున్న వాళ్ళ సంఖ్య మహిళలు, వృద్ధుల్లో ఎక్కువగా ఉంది. మరికొందరు ఉన్నత చదువులు చదివినవాళ్లు కూడా ఉన్నారు, చిన్నారులకు మొబైల్ అలవాటు చేసిన తల్లిదండ్రులు మొత్తానికి మోసపోతున్నారు అనే విషయాన్ని గ్రహించడం లేదు, ఇటు చిన్నారులలో సామాజిక ఆలోచనలు లోపించి యాంత్రికమైన జీవితమే గొప్పది అనేలా చేస్తున్నారు, అటు వాళ్ళు చూసే వీడియోలు, ఆడే గేమ్స్ మధ్యలో వచ్చే లింకులను క్లిక్ చేస్తున్నారు, వాటి వలన బ్యాంకు ఖాతాలు అవుతున్నాయి అనే విషయాన్ని తల్లిదండ్రులు మర్చిపోతున్నారు. నేటి యువత కూడా వెర్రి ఆలోచనలతో ఎవ్వరికి వాళ్ళు మేము రాత్రికి రాత్రే గొప్పవాళ్లమైపోవాలని అనవసరమైన రీల్స్ మోజులో ప్రాణాలు తీసు కుంటున్నారు, ప్రాణాలు తీస్తున్నారు. ఆకర్షణ మనిషిని అంధున్ని చేస్తుంది అనడానికి నిదర్శనమే ఫేమస్ అయిపోవాలనే పిచ్చి పెరగడమే. సైబర్ నేరగాళ్ల విషయంలో ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది, కిసాన్, ఎస్బిఐ, కస్టమర్స్ కేర్, జాక్పాట్, ఆఫర్లు, వైరస్‌ను ఇలా అనేక రకాలుగా సైబర్ నేరగాళ్లు లింక్స్ రూపంలో మొబైల్ లోకి చొప్పిస్తున్నారు. తెలిసి తెలియక కొందరు, ఏమి కాదులే అని మరికొ ందరు అవగాహనా రాహిత్యం వలన ఆర్థికంగా నష్టపోతున్నారు, మరికొం దరు బెట్టింగ్ మోజులో ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, మరికొందరు హత్యలు సైతం చేయడానికి వెనకాడడం లేదు. బెట్టింగ్ అనేది వాళ్ళు సంపాదించుకోవడానికి మాత్రమే పెట్టుకున్న వ్యాపారం అనేది తెలుసుకోకపోవడం, అర్థం చేసుకోకపోవడం ముమ్మాటికీ బెట్టింగ్ ఆడేవాళ్ళ మూర?త్వమే అవుతుంది. చెలించిన పన్నులు వాపసు ఇస్తున్నాము, కెవైసి అప్డేట్ చేసుకోవాలి, లింక్ క్లిక్ చేస్తే మీ అకౌంట్లోకి డబ్బులు వస్తాయి, ఆన్లైన్ వర్క్స్ ఉన్నాయి అని, షేర్ మార్కెట్ లో పెట్టుబడి పెట్టండి వందింతలు లాభాలు పొందండి అని ఇలా ఎన్నో రకాల స్కీములు, స్కాములు వస్తున్నాయి. కొత్తగా డిజిటల్ అరెస్టుల పేరుతో కాల్స్ మెసేజ్‌లు వస్తున్నాయి, డిజిటల్ అరెస్ట్ అనేది ఉండదు ఎక్కడైనా, నిజంగా పిర్యాదు ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్ నుంచే కాల్స్ వస్తాయి, లేదా డిపా ర్టుమెంటువాళ్ళు వచ్చి సమాచారం సేకరిస్తారు, మరికొందరు వీడియో కాల్స్ చేస్తూ రెచ్చగొడుతూ తప్పుదారి పట్టిస్తూ బ్లాక్ మెయిల్ చేస్తున్నారు, వీడియో కాల్స్ మిమ్మల్ని ట్రాప్ చేయడానికే అని చిన్న ఆలోచన రాకపో వడం శోచనీయం. ఎన్నో సంఘటనలు చుట్టూ జరుగుతున్నాయి. అయినా అవగాహనా రాకపోవడం సామజిక స్పృహ లేకపోవడమే. అత్యా శకు, భయానికి లోనై అనవసరమైన లింక్స్ క్లిక్ చేయడం మిమ్మల్ని మీరు ఆర్థికమైన నష్టానికి గురి చేస్తుంది, గేమ్స్ ఆడటం మీ అమూల్యమైన సమ యాన్ని నష్టపోవడమే, ఆన్లైన్ బెట్టింగ్స్ ఆడటం మిమ్మల్ని మీరు ఓడిపో వడమే కాకుండా మీ ఆర్థిక పతనానికి నాంది అవుతుంది, తెలియని వ్యక్తుల వీడియో కాల్స్ చేయడం మిమ్మల్ని మీరు బందీలుగా మార్చుకో వడమే అవుతుంది, గిఫ్ట్స్ వచ్చాయి తీసుకోవడానికి ఫీజు చెల్లించండి, పార్సెల్ వచ్చింది కస్టమ్స్ డిపార్ట్మెంట్ వాళ్లకు డబ్బులు కట్టాలి. లాటరీ వచ్చింది బ్యాంకు నుంచి డబ్బులు అందుకోవడానికి డబ్బులు కట్టండి అనేవి ఏవి వచ్చినా మోసపూరితమే, మీకు గిఫ్ట్స్ ఇచ్చేవాళ్ళు ఫీజు కట్టకుండా పంపిస్తా రా, పార్సెల్ పంపించేవాళ్ళు పార్సెల్ కు సంబంధించిన రుసుము చెల్లించ కుండానే పంపిస్తారా అనే ఆలోచన చేయండి, మీకు నిజంగా లాటరీ వస్తే ప్రాసెస్ ఫీజు కట్ చేసుకొనే మీకు డబ్బులు చెలిస్తారు, వచ్చిన లింక్, మెసే జ్ ఏదైనా పునపరిశీలన చేసుకోవడం మీ బాధ్యత. ఆ బాధ్యత మర్చిపో వడం వలననే అనేక రకాలుగా ఆర్థిక నష్టానికి కారణం అవుతుం ది. షేర్ మార్కెట్లో పెట్టుబడి పెట్టాలనుకుంటే మీకు తెలిసినవాళ్ళను, బ్యాంక్ వాళ్ళను సంప్రదించండి, కెవైసికి సంబంధించిన పత్రాలు కచ్చితంగా మీరే నేరుగా వెళ్లి ఇవ్వండి, ఆన్లైన్ జాబ్స్ అనేవి చాలా అరుదుగా ఉంటాయి. అన్ని పరిశీలన చేశాకనే నిర్ణయం తీసుకోవాలి, డబ్బులు ఊరికే ఎవ్వరికి రావు. అలా అని ఎవరైనా చెప్పి లింక్స్ పంపిస్తే క్లిక్ చేయకండి, డబ్బులు రావడం తర్వాత విషయం, ముందు మీ అకౌంట్లో ఉన్న డబ్బులు మాయం అవుతాయి. అరచేతిలో మొబైల్, ఒక వేలితో క్లిక్ జీవితమే తలకి ందులు అవుతుంది. అన్ని ప్రభుత్వ సంస్థలు, ప్రైవేట్ సంస్థలు వాటికి సంబందించిన టోల్ ఫ్రీ నంబర్లను ఎప్పటికప్పుడు ప్రజలకు అర్థం అయ్యేలా, ప్రజలకు జ్ఞాపకం ఉండేలా చర్యలు తీసుకోవాలి, మొబైల్ వాడే ప్రతి ఒక్కరూ సామజిక స్పృహతో ఉండాలి. మొబైల్ వాడకం తగ్గించే విష యంలో చిన్నారులకు పాఠశాలలోనే నేర్పించాలి, అవసరం ఎంతవరకు, అనవసరం ఏవి అనేవి వాళ్ళ మెదడులలో చేరిస్తే వాళ్ళు చిన్నప్పటినుంచే జాగ్రత్తగా ఉండే అవకాశం ఉంది.






డాక్టర్ వై సంజీవ కుమార్,
ఫౌండర్, ప్రెసిడెంట్,
స్కై ఫౌండేషన్.
9393613555, 9493613555

## బంజారాహిల్స్‌లో కుంగిన రోడ్డు.. దాంట్లో కూరుకుపోయిన వాటర్ ట్యాంకర్



**హైదరాబాద్ ఆగస్టు5 (జనంసాక్షి):** బంజారాహిల్స్‌లోని రోడ్డు నంబర్ 1/12లో రోడ్డు కుంగిపోయింది. రోడ్డు ఆకస్మాత్తుగా కుంగడంతో.. అటువైపుగా వెపుగా వస్తున్న వాటర్ ట్యాంకర్ అందులో కూరుకుపోయింది. దీంతో వాటర్ ట్యాంకర్ డ్రైవర్‌తో పాటు క్లీనర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అప్రమత్తమైన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు, జీహెచ్ ఎంసీ అధికారులు.. డ్రైవర్, క్లీనర్‌ను చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రి కి తరలించారు. భారీ వర్షం కారణంగానే రోడ్డు కుంగినట్లు అధికారులు పేర్కొన్నారు. రోడ్డు కుంగిన ఏరియాలో నాలా పైప్‌లైన్ ఉన్నట్లు అధికారులు గుర్తించారు. రోడ్డు కుంగడంతో ఆ ఏరియాతో పాటు సమీప ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. వాటర్ ట్యాంకర్‌ను బయటకు తీసేందుకు ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టారు.

# చెరువులో పడి వ్యక్తి మృతి



**శామీర్ పేట (జనంసాక్షి):** చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసు కుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం 11 గంటల సమయంలో డయల్ 100 నుంచి శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద చెరువు ఒడ్డున కనిపించిందని సమాచారం అందింది. దీంతో ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ ఆదేశాల మేరకు ఎస్సై శశివర్ధన్ రెడ్డి చెరువు వద్దకు వెళ్లి పరిశీలించారు. అక్కడ మృతదేహాన్ని వెలికి తీయడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో పోలీస్ సిబ్బంది, అక్కడ ఉన్న ఒక వ్యక్తి సహాయం తో స్వయంగా మృతదేహాన్ని చెరువులో నుంచి ప్రధాన రోడ్డుకు మోసుక వచ్చారు. మృతుడు బొల్లారంకు చెందిన రవికాంత్ రావు(38) గా గుర్తించారు. కాగా మృతుని సమాచారం కుటుంబ సభ్యులకు తెలియజేసి దర్యాప్తు చేస్తున్నారు.


# హత్యకు గురైన రౌడీషీటర్

- జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన

**కుత్బుల్లాపూర్ ఆగస్టు 5 (జనంసాక్షి) :** పట్టపగలు రోడ్డుపై రౌడీ షీటర్ ను దారుణంగా హత్య చేసిన సంఘటన మంగళవారం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు , డిసిపి సురేష్ కుమార్ తెలిపిన ప్రకారం ముషీరాబాద్ కు చెందిన రౌడీషీటర్ మహబూబ్ ( 35) జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లమ్మ బండ ప్రాంతంలోని గుడ్ విల్ హోటల్ సమీపంలో టీ తాగుతుండగా గుర్తుతెలియని ముగ్గురు వ్యక్తులు అతనిపై కత్తులతో దాడికి పాల్పడి హత్య చేశారు. సంఘటనలో బాధితులు మహబూబ్ తీవ్రంగా గాయపడి చనిపోయాడు. చనిపోయిన మహబూబ్ పై వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనంతో పాటు దాదాపు 13 కేసులు ఉన్నట్లు డిసిపి సురేష్ కుమార్ తెలిపారు.


మృతుడిపై రౌడీషీట్ సైతం ఉన్నట్లు ఆయన హత్యకు కారణాలు, నింది తుల కోసం దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న జగద్గుట్ట పోలీసులు మృత దేహాన్ని పోస్టార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

## దంచికొట్టిన వాన.. హైదరాబాద్‌లో భారీగా ట్రాఫిక్ జామ్



**హైదరాబాద్ ఆగస్టు 5 (జనంసాక్షి):** హైదరాబాద్‌లో సోమవారం సాయంత్రం నుంచి దాదాపు గంట నుంచి గంటన్నర పాటు భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో మోస్త రు నుంచి భారీ వర్షపాతం నమోదైంది. అత్యధికంగా షేక్‌పేటలో 12.4 సెంటీమీటర్ల అతిభారీ వర్షం కురిసింది. గంటపాటు కురిసిన వర్షానికే రోడ్లన్నీ జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లోకి వరద నీరు పోటెత్తింది. పలుచోట్ల రోడ్లు నదులను తలపించాయి. పంజాగుట్ట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి, ఖైరతాబాద్, అమీర్‌పేట్, ఎర్రగడ్డ, మూసాపేట, బోరుబండ, యూసఫ్‌గూడ, సనత్ నగర్, అబిడ్స్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, నారాయణగూడ, సికింద్రాబాద్, పఠాన్ చెరువు, రహమత్‌నగర్, కూకట్‌పల్లి, దుర్గం చెరువు, మణికొండ, దిల్‌సుఖ్‌నగర్‌తో పాటు నగరవ్యాప్తంగా వర్షం కురిసింది. వర్షం మొదలైన కొద్దిసేపటి నుంచి మాదాపూర్, గచ్చిబౌలి, ఐటీ హబ్ శిల్పారామం, అమీర్‌పేట, కూకట్‌పల్లి ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించింది. ఐకియా సెంటర్, ఏఎంబీ, ఇనార్బిట్ మాల్, కొండాపూర్‌లోనూ ట్రాఫిక్ నిలిచిపోయింది. వాహనాలు ఏమాత్రం ముందుకు కాదలడం లేదు. భారీగా ట్రాఫిక్ స్తంభించడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మరోవైపు పలు ప్రాంతాల్లో రోడ్లపై మోకాల్లోతు వరకు వరద నీరు నిలిచింది. వరద నీటిని పోలీసులు, హైడ్రా, జీహెచ్‌ఎంసీ సిబ్బంది తొలగిస్తున్నారు. భారీగా ట్రాఫిక్ కావడంతో కంట్రోల్ చేయడం పోలీసులకు ఇబ్బందికరంగా మారింది.

# సృష్టి కేసులో మరో డాక్టర్ అరెస్ట్..!



**హైదరాబాద్ ఆగస్టు 5 (జనంసాక్షి):** పోలీసులు అరెస్ట్ చేయగా సోమవారం డాక్టర్ విద్యుల్లతను శంషాబాద్‌లో అదుపులోకి తీసుకున్నారు. తనపై కేసు ఉన్నప్పటికీ విదేశాలకు వెళ్లే ప్రయత్నం చేస్తుండగా శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విద్యుల్లతను సీఐఎస్ఎఫ్ సిబ్బంది అరెస్ట్ చేశారు. ఇప్పటికే విద్యుల్లతపై లుకౌట్ నోటీసులు ని పోలీసులు తెలిపారు. విద్యుల్లతపై గోపాలపురం పీఎస్‌లో రెండు కేసులు నమోదైనట్లు తెలుస్తోంది. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ పర్మిషన్లు కూడా విద్యుల్లత పేరుమీదనే తీసుకున్నట్లు పోలీసులు చెప్పారు డాక్టర్ నమ్రత, డాక్టర్ విద్యుల్లత ఇద్దరూ కలిసి హైదరాబాద్‌లో ఐవీఫ్, సరోగసీ పేరిట అమాయక ప్రజలను మోసం చేసి లక్షలు లక్షలు గుంజారంటూ పోలీ సులు పేర్కొన్నారు. మరోవైపు సంస్థ నిర్వాహకులు ఐవీఎఫ్ కోసం వచ్చిన వారిని సరోగసీ పేరిట మోసం చేసి డబ్బులు తీసుకున్నారని పోలీసులకు ఫిర్యాదులు అందాయి. ఈ మేరకు గోపాలపురం పోలీ సులు మరో 4 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు.